PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 07-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :35 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## కార్యరూపం దాల్చేలా పోలవరం పనుల నిర్వహణ

రూ. 900 కోట్లతో నిర్వాసితులకు పునరావాసం

వచ్చే మే నెల చివరి వరకు 28,946 మందికి లబ్ది

కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో మంత్రి నిమ్మల చర్చలు

### రికార్డు ధర.. రాయదుర్గంలో ఎకరం రూ.177 కోట్లు!



హైదరాబాద్: టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గం లోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం చేసుకుంది. ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లు చెల్లించింది.

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

## 14న కౌంటింగ్..అదేరోజు ఫలితం ప్రకటన

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు.




## పెట్రోల్ బంకు వద్ద కారులో మంటలు

అప్రమత్తం అయి మంటలు ఆర్పిన సిబ్బంది



### హైదరాబాద్‌లో ఎండావాన పరిస్థితి

పలు చోట్ల ఉదయం వర్షం



### 20 వేలకే ప్రఖ్యాత పుణ్యక్షేత్రాల దర్శనం.. వచ్చే నెలలో 'భారత్ గౌరవ్' రైలు



## రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేవారికి

# అన్ని రకాల మద్దతు




హైదరాబాద్: తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ప్లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు. ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు.

## సుప్రీం తీర్పుతో కాంగ్రెస్ తొలి విజయం

42శాతం రిజర్వేషన్లను ఎవరూ ఆపలేరు

బిజెపి, బిఆర్ఎస్‌లను ప్రజలు నమ్మడం లేదు

జనగామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి



బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేయడాన్ని జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి స్వాగతించారు. ఇది స్థానిక ఎన్నికల్లో రేవంత్ సర్కార్ సాధించిన తొలి విజయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలు అయిన పిటీషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. సోమవారం విచారణలో భాగంగా పిటిషన్ ను కొట్టివేసింది న్యాయస్థానం. ఈ కేసు హైకోర్టులో విచారణ జరుగుతుందని.. అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు నిర్ణయంపై స్పందించారు ఆయన స్పందించారు. కోటాపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ప్రతాపరెడ్డి అన్నారు.

## రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ



నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు

నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు

90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు

ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు

ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు

అందులో 3.92 కోట్ల పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు

షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు




నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ

# మీరు పనులు వదిలి వెళితే మేం చేస్తున్నాం

మీరు బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం

శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం

హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి




## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...

# కటింగ్ మాస్టర్

రిబ్బన్ కట్ చేయడం లేదంటే...పథకాలు కట్ చేయడం

మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు

సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్..

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనపై సర్వత్రా ఆగ్రహం

- స్థానిక బిజెపి ఎమ్మెల్యేల్లో సైతం అసంతృప్తి
- తక్షణమే తొలగించాలని కేంద్రంపై ఒత్తిడి

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ఢిల్లీ



న్యూఢిల్లీ : స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం మణిపూర్‌లో ఆదివాసీ తెగల మధ్య హింసాగ్ని రాజేసిన బిజెపి.. ఇప్పుడు నష్టనివారణకు పడరాని పాట్లు పడుతోంది. అనిశ్చితి పేరిట ఇక్కడ విధించిన రాష్ట్రపతి పాలనపై గిరిజన తెగలతో పాటు స్థానిక బిజెపి ఎమ్మెల్యేల్లోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇది ఇలానే కొనసాగితే పట్టుకోల్పోతామనే ఆందోళన స్థానిక బిజెపి నేతల్లో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో తక్షణమే రాష్ట్రపతి పాలన ఎత్తివేయాలని బిజెపి అధినాయకత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ క్రమంలోనే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను ఎత్తివేసి, కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు ఆ రాష్ట్రానికి చెందిన బిజెపి శాసనసభ్యుల బృందం ఆదివారం ఢిల్లీకి చేరుకుంది. ఈ బృందానికి మాజీ ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు. గిరిజన తెగల మధ్య ఘర్షణలు చెలరేగడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. గడువు ముగియడంతో పార్లమెంట్

# బీసీ రిజర్వేషన్లు సుప్రీం సంచలన తీర్పు

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ హైదరాబాద్




హైదరాబాద్ బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌ను కొట్టివేసింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో కేసు విచారణలో ఉండగా సుప్రీంకోర్టుకి ఎందుకు వచ్చారు..? అని ప్రశ్నించింది. తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా..? అని అడిగింది. రాష్ట్ర హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నఈ పిటిషన్‌ని విచారించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసింది.అయితే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో 9 సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో ఇవాళ (సోమవారం) విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు.

# రిజర్వేషన్లకు సర్కార్ కట్టుబడి ఉంది భట్టి విక్రమార్క

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి



న్యూఢిల్లీ, అక్టోబర్ 6: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింగ్వీతో వాదనలు వినిపిస్తామన్నారు. బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు.రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా బీసీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరుకానున్నారు..

# విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

మేకార్తీ దినపత్రిక అక్టోబర్

**ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి సుప్రీం కోర్ట్ న్యూఢిల్లీ**



ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

# రిజర్వేషన్లపై ఏకాభిప్రాయం.. అయినా కోర్టుకు వెళ్లారన్న మంత్రి

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6: తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. సబ్ కమిటీ ద్వారా సమీక్షించి క్యాబినెట్ అనుమతి తీసుకొని దాన్ని అసెంబ్లీలో పెట్టి అన్ని రాజకీయాల పార్టీల ఏకగ్రీవ నిర్ణయంతో చట్టాన్ని గవర్నర్‌కు పంపించామని తెలిపారు. గవర్నర్ రాష్ట్రపతికి పంపించారన్నారు. అయితే దీనిపై కొంతమంది వ్యక్తులు కోర్టుకు వెళ్నారని మండిపడ్డారు.రాష్ట్ర హైకోర్టులో వాదనలు జరిగాయని.. ఎన్నికల నోటిఫికేషన్‌కు వెళ్లొచ్చని చెప్పారని మంత్రి వెల్లడించారు. హైకోర్టులో ఈకేసుపై 8వ తేదీ విచారణ జరగాల్సి ఉందని.. ఈ లోపే వారు సుప్రీంకోర్టుకు వచ్చారన్నారు. న్యాయబద్ధంగా సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఢిల్లీ వచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.కాగా.. 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో ఈరోజు విచారణ జరుగనుంది. సుప్రీంలో వాదనలకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలంగాణ తరపున సింగ్వి , దవే వాదనలు వినిపించనున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు బట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని పిటిషన్ వేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. గతంలో సుప్రీంకోర్టు 50 శాతం



రిజర్వేషన్ మించరాదంటూ ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని పిటిషిన్ దాఖలైంది. జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ముందు కేసు విచారణ రానుంది..

# పేద, మధ్యతరగతి జేబులు గుల్ల : సిటీ బస్సు ఛార్జీల పెంపుపై కేటీఆర్ ఫైర్

మేకర్తి దిన పత్రిక అక్టోబర్ ప్రతినిధి



ఒకేసారి రూ.10 పెంచడం దుర్మార్గం.. ప్రతి నిత్య ప్రయాణికుడిపై నెలకు రూ.500 అదనపు భారం. జంట నగరాల ప్రజలపై కక్ష సాధింపు చర్య అసమర్థ పాలనతో ఆర్టీసీని గట్టెక్కించకుండా ప్రజల నడ్డి విరుస్తున్నారు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం హైదరాబాద్ జంట నగరాల్లో సిటీ బస్సు కనీస ఛార్జీని ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా రూ.10 పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు.ఈ దుర్మార్గమైన నిర్ణయం పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిన కుట్ర అని ఆయన విమర్శించారు.పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో రాష్ట్ర ప్రజలు అల్లాడుతున్న తరుణంలో ఈ ఛార్జీల పెంపు పిడుగులాంటిదని కేటీఆర్ అన్నారు. ప్రతి నిత్య ప్రయాణికుడిపై నెలకు కనీసం రూ.500 అదనపు భారం మోపితే, బడుగుజీవులు, దినసరి కూలీలు ఎలా బతకాలని ఆయన ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. "ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు, టీ-24 టిక్కెట్ ఛార్జీలను పెంచింది చాలదన్నట్టు, ఇప్పుడు కనీస ఛార్జీపై కనికరం లేకుండా 50 శాతం ధరలను పెంచడం రేవంత్ రెడ్డి అసమర్థ, అప్రజాస్వామిక విధానాలకు నిదర్శనం" అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజధానివాసుల నడ్డివిరిచేలా ప్రతి నిత్యం దాదాపు కోటి రూపాయల భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తున్న ముఖ్యమంత్రికి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకుంటున్నట్టు స్పష్టమవుతోందని కేటీఆర్ ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జంటనగరాల్లో కాంగ్రెస్ పార్టీని పూర్తిగా తిరస్కరించారనే కసితోనే రేవంత్ రెడ్డి ఈ ప్రతీకార చర్యలకు దిగుతున్నారని ఆయన దుయ్యబట్టారు.తుస్సుమన్న ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీ సంస్థను దివాళా తీయించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూడటం క్షమించరానిది" అని కేటీఆర్ అన్నారు. ఈ అసమర్థ పాలన వలన రాష్ట్ర ప్రగతి రథచక్రాలే కాదు, చివరికి ఆర్టీసీ ప్రగతి రథచక్రాలు సైతం ధ్వంసం అయిన పాపం రేవంత్ రెడ్డితో పాటు, కాంగ్రెస్ సర్కారును కుప్పకూల్చే వరకూ వెంటాడుతూనే ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# వచ్చే సోమవారం నుంచి జూబ్లిహిల్స్ ఉపఎన్నిక నామినేషన్లు!

మేకార్తీక్ దినపత్రిక అక్టోబర్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. నోటిఫికేషన్ 13 అక్టోబర్ న అంటే వచ్చే సోమవారం విడుదల చేస్తారు. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. 20-10-2025 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 22వ తేదీన నామినేషన్లు పరిశీలిస్తారు. 23 వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. ఆ తర్వాత నవంబర్ పదకొండో తేదీన పోలింగ్ జరుగుతుంది. 14వ తేదీన కౌంటింగ్ జరుగుతుంది. ఆ రోజున విజేతను ప్రకటిస్తారు.
సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమయింది. బీఆర్ఎస్ తరపున అభ్యర్థిగా మాగంటి సునీతను ఖరారు చేశారు. కాంగ్రెస్ , బీజేపీ తరపున ఇంకా అభ్యర్థులు ఖరారు కాలేదు. అభ్యర్థి విషయంపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి బెంగళూరు వెళ్లి .. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేతో సమావేశం అయ్యారు. గతంలో మజ్లిస్ తరపున పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన నవీన్ యాదవ్ ఇప్పుడు కాంగ్రెస్ లో ఉన్నారు. ఆయనతో పాటు మరికొంత మంది పేర్లను పరిశీలిస్తున్నారు.బీజేపీ తరపున ఎవర్ని నిలబెడతారన్నది స్పష్టత లేదు. గత ఎన్నికల్లో పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డికే చాన్స్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణ రాజకీయాల్లో ఈ ఊపఎన్నిక కీలకంగా మారనుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా తలపడనున్నాయి. ఈ




ఎన్నికల్లో ఓడిపోతే ఉనికి కష్టమవుతుందని బీఆర్ఎస్.. తాము ఓడితే ప్రభుత్వ వ్యతిరేకత నిజమవుతుందని కాంగ్రెస్ భావిస్తున్నాయి. అందుకే విజయం కోసం శక్తి వంచన లేకుండా పోరాడనున్నాయి.

# రైస్ మిల్లర్లు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి

- జిల్లా కలెక్టర్ ఎం. హరిత
- ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ - 06 సిరిసిల్ల





రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం సేకరణ, బ్యాంక్ గ్యారెంటీ, సీఎంఆర్ సరఫరా తదితర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం హరిత మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలో వరి కోతలు మొదలు కానున్నాయని తెలిపారు. ఈ సీజన్లో జిల్లాలో దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నదని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు.పలువురు రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేందుకు బెడ్స్ ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించగా, ప్రభుత్వ నిబంధవల ప్రకారం మిల్లర్లకు సహకరిస్తామని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మాలల ఐక్యవేదిక

- జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

మేకార్తి దినపత్రిక అక్టోబర్ గంభీరావుపేట ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నించిన లాయర్ను వెంటనే బార్ కౌన్సిల్ నుంచి అతని మెంబర్షిప్ ను రద్దు చేసి, వెంటనే అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. అతనిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. సుప్రీంకోర్టు సిజెఐ మీద దాడి ప్రజాస్వామ్యం పై మరియు భారత రాజ్యాంగం పై దాడిగా భావించాలి. ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

**– కనువిప్పు కళాబృందం ప్రదర్శనలో చేర్యాల ఎస్ఐ నవీన్**

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్6 చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చేర్యాల పోలీస్ స్టేషన్ తాడురు గ్రామంలో పోలీస్ కనువిప్పు కళాబృందం మరియు సాంస్కృతిక సారధి బృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చేర్యాల మండల ఎస్ఐ నవీన్ హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని నియంత్రించాలని నేటి యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని పల్లెల్లో పట్టణాల్లో విస్తరిస్తున్న గంజాయి మత్తును నియంత్రించాలని మరియు మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని,మూఢనమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని ప్రజలకు సూచించారు, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు,గ్రామాలలో గల్లీలల్లో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు,మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే



నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు అని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు ఉన్న కుటుంబ సభ్యులను దుఃఖసాగములో ముంచవద్దని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కళాబృందం,బాలు,రాజు, తిరుమల,సాంస్కృతిక సారధి టీం లీడర్,పిల్లిట్ల శ్యామ్ సుందర్,కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనకయ్య,గెంటె హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,ఎల్ల సిద్దులు,డప్పు పిన్నింటి ఉదయ్ పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు మూడు సం. జైలు 5000 రూపాయల జరిమానా

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి**

దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. ఈ మేరకు సీఐ మాట్లాడుతూ సిరిసిల్ల చెందిన ఆడెపు లక్ష్మణ్ తేది 7.10.2017 నాడు కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో కొడుకు ప్రశాంత్ వివాహం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు ఇంటికి తాళం వేసి పోయినాడు. రెండు గంటలకు ఇంటిలో కిరాయికి ఉన్నవారు భోజనాల అనంతరం వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళం పగలగొట్టబడి తలుపులు తెరిచి ఉండగా వారు మాకు తెలపగా వెంటనే మేము వచ్చి చూడగా హాలులో మరియు బెడ్ రూమ్లో గల ఇనుప బీరువాల తాళాలు తెరిచి ఉండి సామాన్లు చిందర వందరగా పడి వేసి ఉన్న ఈ బీరువాలో గల బంగారం మువ్వల హారం డజన్ 4 తులాలు ఒక బంగారు కమ్మలు జత, ఒక రింగ్ ఒక నాగపని బంగారు వీటి మొత్తం విలువ అందాదా 80 వేల రూపాయలు కనిపించలేదు ఎవరో గుర్తుతెలియని దొంగలు పగలు మా ఇంటి తాళం పగలగొట్టి చొరబడి బంగారు నగలు ఎత్తుకు పోయినరని ఆడెపు లక్ష్మణ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ అంజయ్య గారు కేసు నమోదు చేసినంతరం సి.ఐ శ్రీనివాసరావు దొంగతనం చేసిన నిందితులను పట్టుకొని రిమాండ్కు



తరలించి అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసినారు. సీఎం ఎస్ ఎస్. ఐ. శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ ఎనిమిది మంది(8) సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేలుమల సందీప్ వాదించగా కేసు పూర్వపారాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నేరస్తులు అయినా బొడ్డు సాయి, పూదరి రాజులకు మూడు సంవత్సరాల కఠిన కారాగారా జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని సిరిసిల్ల పట్టణ సిఐ కే .కృష్ణ తెలిపారు.

# గ్రీన్ ఫీల్డ్ నాగపూర్- హైదరాబాద్ హైస్పీడ్ కారిడార్ అభివృద్ధికి డీపీఆర్ నమూనా

**– వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్**

**– హాజరైన జిల్లా కలెక్టర్ ఎం హరిత**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ -06 సిరిసిల్ల ప్రతినిధి**

మహారాష్ట్ర- తెలంగాణ రాష్ట్రాల్లో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కార్ అభివృద్ధికై డిపిఆర్



నమూనా రూపొందించే విషయమై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ సమీక్షించారు.
నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్ర- తెలంగాణ రాష్ట్రాల్లో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కార్ అభివృద్ధి కోసం డిపిఆర్ నమూనా సిద్ధం చేసే విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా నుంచి కలెక్టర్ ఎం. హరిత హాజరయ్యారు.
నాగపూర్ నుంచి హైదరాబాద్ వరకు నేషనల్ హైవే అభివృద్ధి డిపిఆర్ నమూనాలో భాగంగా ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్,రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. సమావేశంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కొమ్మూరి

**మే కార్తి దినపత్రిక అక్టోబర్ 6**
**జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో ఇటీవల మాజీ పిఎసిఎస్ చైర్మన్ చాడగొండ రాంరెడ్డి సతీమణి అన్నమ్మ (65) మరణించగా విషయం తెలుసుకొని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు.
వారి వెంట జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గానిపాక మహేందర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణ రెడ్డి, నర్మెట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ , పిఎసిఎస్ డైరెక్టర్ జినుకల రాజు, జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి,సాధం మధుసూదన్, తాండ్ర రాములు, కడకంచి వీరమల్లు,కంసాని భాస్కర్ రెడ్డి, పత్తి నరేందర్,జిట్టే బాలకుమార్, సాధం చిన్న,తాండ్ర ప్రవీణ్, ఎస్.కె బషీర్, జగదీష్,తాండ్ర నర్సింగరావు, సాధం రమేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్,రాజు,పాషా,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సహాయ క్లినిక్ ప్రారంభం

**కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో**

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి**



న్యాయ సహాయ క్లినిక్‌ను డి–అడిక్షన్ రిహాబిలిటేషన్ సెంటర్, బస్తీ ఆసుపత్రి, రాజీవ్ నగర్, సిరిసిల్లలో సోమవారం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ తెలియజేశారు ఈ సందర్భంగా రాధిక జైస్వాల్ మాట్లాడుతూ గౌరవ సభ్య కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.పి.నీరజ మార్గదర్శకత్వంలోడి ఎం హెచ్ ఓ శ్రీమతి.రజిత సమన్వయంతో మరియు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ.గీతే మహేష్ బాబాసాహెబ్ అనుమతితో న్యాయ సహాయ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ. చింతోజు భాస్కర్, లోక్ అదాలత్ సభ్యులు, శ్రీ.ప్రవీణ్, మానసిక వైద్య నిపుణులు, శ్రీ. మణివర్మ, మెడికల్ ఆఫీసర్, ఈ. స్వాతి, నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా పొందిన వెంకట భారతిని ఘనంగా సన్మానించిన గ్రామస్తులు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ముస్తాబాద్**




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వెంకటి మల్లయ్య ఎల్లవ్వ దంపతుల కూతురు వెంకటి భారతి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ పూర్తి చేసి మధుమేహం డయాబెటిస్ అనే అంశం పైన లోతైన అధ్యయనం చేసి డాక్టర్ పొందిన సందర్భంగా కొండాపూర్ గ్రామస్తులు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు పట్టుదలతో చదివినప్పుడు ఉన్నతా శిఖరాలకు చేరుకోవడం కష్టతరం కాదని ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధతో ఉన్నప్పుడే ఆశయాలు నెరవేరుతాయి అని యువత ఉన్నత చదువులపై శ్రద్ధ వహించి తల్లిదండ్రుల విద్య బోధించిన గురువుల ఆశయ సాధనలో జ్ఞాన విజయాలను సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు మహిళలు పాల్గొని పట్టుదలతో పీహెచ్డీ సాధించిన వెంకటి భారతి కి ప్రత్యేక అభినందనలు

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.
నామినేషన్ల ప్రారంభం : అక్టోబర్ 13
నామినేషన్లకు తుది గడువు : అక్టోబర్ 21
నామినేషన్ల పరిశీలన : అక్టోబర్ 22
నామినేషన్ల ఉపసంహరణకు తుది

# స్థానిక ఎన్నికల్లోరేషన్ డీలర్లు అర్హులే




**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 6**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

స్థానిక ఎన్నికల ప్రక్రియ స్పీడ్ కావడం జరిగినది. సర్పంచ్, వార్డు, ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎన్నికలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల అర్హతలు నామినేషన్, డిపాజిట్, వ్యయ పరిమితులపై రాష్ట్ర ఎన్నికల సంఘం గైడ్ లైన్స్ ఇవ్వడం జరిగినది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రేషన్ డీలర్లు పోటీ చేయవచ్చు అని తెలియజేయడం జరిగినది.

# తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు షెడ్యూల్

**మేకార్తి దినపత్రిక**





విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) సోమవారం తెలిపింది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తంగా 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ మృతి చెందడంతో జూబ్లీహిల్స్లో ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు.

# జోడీ కుదిరిందా?



'ఆజాద్' సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రేక్షకుల్ని అలరించింది రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ. ఈ చిత్రంతోనే సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ యువ కథానాయిక.. ఇప్పుడు తన తదుపరి సినిమా కోసం సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె, 'కిల్' ఫేమ్ లక్ష్యతో కలిసి ఓ చిత్రంలో నటిస్తుందట. దీనికి 'యాన్ యాక్షన్ హీరో' ఫేమ్ అనిరుధ్ అయ్యర్ దర్శకత్వం వహిస్తున్నట్లు సమాచారం. "ఓ సరికొత్త రొమాంటిక్ ప్రేమకథతో యాక్షన్ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇంకా పేరు ఖరారు కానీ ఈ ప్రాజెక్టుతో తొలిసారి తెరను పంచుకోబోతున్న రాషా, లక్ష్య జోడీ ఆకట్టుకునేలా ఉంటుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవలే 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' సిరీస్‌తో సందడి చేశారు లక్ష్య.



## భర్త మహాశయులకు విజ్ఞప్తి!

కథానాయకుడు రవితేజ.. దర్శకుడు కిశోర్ తిరుమల కలయికలో ఓ చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా స్పెయిన్‌లో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకునేందుకు సిద్ధమైంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా కీలక సన్నివేశాలతో పాటు రెండు పాటల్ని తెరకెక్కించేందుకు ప్రణాళిక రచించారు. ఇప్పుడీ చిత్ర టైటిల్‌కు సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ఇన్నాళ్లు దీని కోసం 'అనార్కలి' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం సాగగా.. ఇప్పుడు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరు వైపు చిత్ర బృందం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. త్వరలో ఓ ప్రత్యేక వీడియోతో ఈ టైటిల్‌పై స్పష్టత ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇది రవితేజ మార్క్ యాక్షన్, వినోదాల మేళవింపుతో సాగే కుటుంబ కథా చిత్రంగా ఉండనుంది. సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



## అలా వచ్చిన ఏ అవకాశాన్నీ తిరస్కరించను

వైవిధ్యమైన కథలు, సహజమైన నటనతో సినీప్రియుల మదిని దోచుకుంటుంది అందాల తార రుక్మిణీ వసంత్. అగ్రతారల సరసన అవకాశాల్ని అందుకుంటోన్న ఈ తార.. ప్రస్తుతం 'కాంతార: చాప్టర్ 1' సినిమాతో రిషబ్ శెట్టితో కలిసి థియేటర్లలో సందడి చేస్తోంది. విమర్శకుల ప్రశంసలు అందుకుంటోన్న ఈ చిత్రంలో యువరాణి కనకవతి పాత్రలో కనిపిస్తూ అలరిస్తుంది రుక్మిణి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.

"నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఆయన ప్రీమియర్స్ చూడడం వల్లే నాకు ఇందులో అవకాశం వచ్చిందని అనుకుంటున్నా. 'కాంతార' చిత్రబృందం ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా? అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఇందులో నటిస్తానని కలలో కూడా ఊహించలేదు. ప్రస్తుతం ఈ సినిమాకు థియేటర్లలో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రం నన్ను సవాలు చేయడమే కాకుండా.. భవిష్యత్తులో ఎలాంటి కథలు ఎంచుకోవాలో నేర్పించింది. రిషబ్ శెట్టి ఈ చిత్రానికి మూల స్తంభం".

### భిన్నమైన పాత్రలకే నా ప్రాధాన్యం

"సప్తసాగరాలు దాటి' సినిమా నుంచి ఇప్పుడు వచ్చిన 'కాంతార: చాప్టర్ 1' వరకు నేను పోషించిన పాత్రలు అద్భుతమైనవి. కొన్ని సందర్భాల్లో చాలా మంది వెనక్కి తిరిగి చూసుకుంటే మీ ప్రయాణం ఎలా అనిపిస్తుందని అడుగుతుంటారు. కానీ ఇంకా నాకు ఆ సమయం రాలేదు. భవిష్యత్తులో వస్తుందని ఆశిస్తున్నా. ఇన్నేళ్ల నా సినీ ప్రయాణం గురించి చెప్పాలంటే విభిన్న రకాల పాత్రలను ఎంచుకోవడానికే ప్రయత్నించాను. వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చా. ఎంపిక చేసుకున్న ప్రతి పాత్రకి నా వంతు కృషి చేసి.. ఫలితాన్ని ప్రేక్షకులకే వదిలేస్తా. నాలో ఉన్న ప్రతిభను గుర్తించి మంచి అవకాశాలు రావడం వల్లే.. సినీరంగంలో ఇంత దూరం వెళ్లగలిగాను".

### స్కూల్ సమయంలోనే

"ప్రస్తుతం సినీతారలు భాషతో సంబంధం లేకుండా సినిమాల్ని ఎంచుకుంటున్నారు. నేను కూడా అదే బాటలో వెళ్తానని కచ్చితంగా చెప్పలేను. కానీ అవకాశాలు వస్తే.. అందమైన పాత్రలు లభిస్తే తప్పకుండా అంగీకరిస్తా. స్కూల్లో ఉన్నప్పటి నుంచే మలయాళ సినిమాలు చూసేదాన్ని. సహజత్వానికి చాలా దగ్గరగా ఉంటాయి. హిందీ, మలయాళం, తెలుగు, తమిళం ఇలా ఏ భాషలోనైనా ఒక రొమాంటిక్ కామెడీ చిత్రం చేయాలనే కోరిక ఉంది. ఇలాంటి ప్రాజెక్టుల కోసం ఎదురుచూస్తున్నా. త్వరలోనే నా కోరికలు నెరవేరుతాయని భావిస్తున్నా. నన్ను వెతుక్కుంటూ వచ్చిన అవకాశాలను అంగీకరిస్తాను.. తప్పా తిరస్కరించను".

### ఇవన్నీ తాత్కాలికం

"ఈ మధ్య నన్ను క్రష్ లాంటి పదాలతో పిలుస్తున్నారని కొందరు చెప్పారు. ఇలాంటివి వినడానికి చాలా మధురంగా ఉంటాయి. కానీ వీటి గురించి ఎక్కువగా ఆలోచించను. ఎందుకంటే ఇవన్నీ తాత్కాలికమైనవి. కాలక్రమేణా అవి మారుతుంటాయి. ఒక్క విషయంలో మాత్రం చెప్పలేనంత సంతోషంగా ఉన్నా. అదేంటంటే.. నన్ను 'సప్తసాగరాలు దాటి'లోని ప్రియ పాత్రతో ప్రేక్షకులు పిలుస్తుంటారు. ఆ పాత్ర వారికి చాలా చేరువయ్యింది. మొదట్లో దీన్ని అభిమానులు ఎలా స్వీకరిస్తారో అని అనుకున్నా. కానీ ఇంత సింప్లిసిటీతో కూడిన పాత్రను కూడా సినీప్రియులు ఆదరించినందుకు ఆనందంగా ఉంది".



## నవ్వులు పంచే పురుషుడు

సప్తగిరి, పవన్ కల్యాణ్, కసిరెడ్డి రాజ్‌కుమార్ ప్రధాన పాత్రధారులుగా వీరు ఉలవల తెరకెక్కించిన చిత్రం 'పురుషః'. బత్తుల కోటేశ్వరరావు నిర్మించారు. వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్, అనైరా గుప్తా కథానాయికలు. వెన్నెల కిశోర్, వీటీవీ గణేశ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు చిత్ర బృందం ప్రకటించింది. "ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని దర్శక నిర్మాతలు తెలిపారు. ఈ సినిమాకి సంగీతం: శ్రవణ్ భరద్వాజ్.



## ప్రేమ.. సస్పెన్స్.. థ్రిల్

నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రధారులుగా నాగ రాజశేఖర్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'ఓ చెలియా'. రూపశ్రీ కోవూరు నిర్మించారు. అజయ్ ఘోశ్ కీలక పాత్ర పోషించారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే హీరో నవీన్ చంద్ర ఇటీవల ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. "కొంచెం కొంచెంగా" అంటూ సాగే ఈ పాటకు ఎంఎం కుమార్ స్వరాలందించగా.. సుధీర్ బగాడి సాహిత్యమందించారు. వాగ్దేవి, మనోజ్ ఆలపించారు. ఈ సందర్భంగా నవీన్ చంద్ర మాట్లాడుతూ.. "ప్రేమ, సస్పెన్స్, థ్రిల్.. ఇలా అన్ని అంశాల్ని కలగలిపి ఈ చిత్రం తెరకెక్కించినట్లు అర్థమవుతోంది. ఇది తప్పకుండా అందరికీ నచ్చేలా ఉంటుందని నమ్ముతున్నా" అన్నారు. ఈ సినిమాకి కూర్పు: ఉపేంద్ర, ఛాయాగ్రహణం: సురేశ్ బాలా.

## వాళ్ల ఘర్షణతో.. కాంతార కథ అప్పుడే పుట్టింది



రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రిషబ్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 20 ఏళ్ల క్రితం తన గ్రామంలో జరిగిన ఓ ఘర్షణ నుంచి కాంతార కథ పుట్టిందని చెప్పారు. అందరూ ఈ సినిమా క్లైమాక్స్ గురించి మాట్లాడుకుంటున్నారని.. తాను కేవలం ఆ సన్నివేశాల విజువల్స్ మాత్రమే ఊహించుకున్నానని.. తన వెనక ఏదో శక్తి ఉండి వాటిని రాయించిందని నమ్ముతున్నట్లు తెలిపారు.

"ప్రేక్షకులు ఈ సినిమాను ఆదరిస్తారని తీసే సమయంలోనే అనిపించింది. ఇది అందరికీ కనెక్ట్ అయ్యే కథ. ఇలాంటివి ఎప్పుడూ ఆదరణను సొంతం చేసుకుంటాయనే నా నమ్మకం మరోసారి నిజమైంది. ఆలోచింపజేసే విషయం కథలో ఉంటే ప్రేక్షకులు కచ్చితంగా థియేటర్ వెలుపల కూడా దాని గురించి చర్చించుకుంటారు. మన కంటెంట్ సామాన్యుడికి కూడా అర్థమయ్యేలా తీయాలి. అలా తీయలేకపోతే అది ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమవుతుంది"

"20 ఏళ్ల క్రితం మా గ్రామంలో జరిగిన ఓ సంఘటన కాంతార కథ రాయడానికి సాయపడింది. వ్యవసాయ భూమి కోసం ఒక అటవీ అధికారికి, రైతుకు మధ్య ఘర్షణ జరిగింది. దాన్ని నేను ఇద్దరు మనుషుల మధ్య ఘర్షణగా చూడలేదు.. ప్రకృతిని కాపాడే వారి మధ్య ఘర్షణగా చూశాను. ఈ అంశంతో కథ రాయాలని నిర్ణయించుకున్నాను. మన సంస్కృతి మొత్తం వ్యవసాయం చుట్టూ ఎలా తిరుగుతుందో ఆలోచించడం ప్రారంభించాను" అని తెలిపారు.

## గర్భిణుల హత్యలు



వజ్ర యోగి, శ్రేయ భర్తీ జంటగా సుధాకర్ పాణి తెరకెక్కించిన చిత్రం 'సి మంతం'. ప్రశాంత్ టాటా నిర్మించారు. ఈ చిత్ర టీజర్‌ను దర్శకుడు తేజ ఇటీవల విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "టీజర్ ఆసక్తిరేకెత్తించేలా ఉంది. బీజీఎం, విజువల్స్ చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. సినిమా విజయవంతమవ్వాలని కోరుకుంటున్నా" అన్నారు. "ఇదొక విభిన్నమై క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్. గర్భిణీలపై జరిగే హత్యల నేపథ్యంలో సాగుతుంది" అని చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమాకి సంగీతం: ఎస్.సుహాస్.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com